# గ్రామాలఎంపిక, బెంచ్ మార్క్ అధ్యయనాలు మరియు రీఫ్సబ్ - కమిటీ యొక్క ఏర్పా టు

జోకె. కీళకుడన్, నారాయణకుమార్ R , గీతా R , శోబాజోకీళకుడన్, మరియు రమ్య L.

కృత్రిమ దిబ్బల్ని ఒకే నిర్దిష్టమైన ప్రదేశంలో ఏర్పాటు చెయ్యడం అనేది ఒక సుదీర్ఘమైన పని, ఇందులో అనేక అధ్యయనాలు ఇంకా అంచనాలు ఇమిడి ఉంటాయి. ఈ క్రమంలో ఉండే అనేక దశలు ఈవిధంగా ఉంటాయి:

→ నిధుల యొక్క లభ్యత

→ ప్రాజెక్ట్ చేసే ప్రాంతంలో ఉండే గ్రామాల ఎంపిక

→ ప్రప్రథమ వాటాదారుల సమావేశాల నుండి సేకరించాల్సిన విషయాలు

→ బెంచ్ మార్క్ సర్వే మరియు కుగ్రామాలలో సంఘాల యొక్క ఆర్థిక - సామజిక పరమైన అంచనాలు

→ ద్వితీయ శ్రేణి వాటాదారుల సమావేశాలు, ఆర్టిఫీషియల్ రీఫ్ సబ్ - కమిటీ ఏర్పాట్లు మరియు చేపల వేట ద్వారా ఇబ్బందిలేని ప్రదేశాల ఎంపిక, ప్రామాణికమైన మార్గదర్శకాలు రూపొందించడం

→ ఎంఒయు ఒప్పందం చేసుకోవడం మరియు ఎంచుకున్న ప్రతి గ్రామం నుండి అంగీకార పత్రాన్ని సేకరించడం

→ ఎంచుకునే ప్రదేశాన్ని (సైట్) అధ్యయనం చేసి, డైవింగ్, అడుగుభాగపు మట్టి మరియు జంతుజాలంపై అధ్యయనాలు మరియు భౌతిక పారామితులు లెక్కకట్టడం

→ తగిన ప్రదేశాన్ని నిర్ధారించి డాక్యుమెంటింగ్ (పత్రీకరణ)

→ వివిధ విభాగాలతో అనుకున్న సంఖ్యలు మరియు సైట్ లక్షణాల ప్రకారం ఎంత డెన్సిటీతో చెయ్యాలి అని నిర్ధారించడం

→ ఫాబ్రికేషన్, క్యూరింగ్ మరియు రవాణా

→ మత్స్యకార పెద్దలు, రాష్ట్రమత్స్య శాఖ అధికారుల సమక్షంలో మరియు ARSC సభ్యుల సమక్షంలో విభాగాలను విడిచిపెట్టడం (డిప్లాయిమెంట్)

→ చెట్టుకొమ్మలు, ఆకుల యొక్క గడ్డలు కలిపి ఒకేసారి వదిలిపెట్టడం, వీటిని రీఫ్ విభాగాలకు అతికించేలా చెయ్యడం

→ తదుపరి రికార్డులు మరియు నిర్వహణ కోసం కమిటీకి లే అవుట్ ప్లాన్ని, శిక్షణ మరియు GPS కోఆర్డినేట్లను అప్పగించడం.

→ సులభంగా ఆప్రదేశాలకి వెళ్లడం కోసం గ్రామంలోని ఏదో ఒక బహిరంగ ప్రదేశంలో పేరు మరియు కోఆర్డినేట్లతో కూడిన ప్రదర్శన బోర్డును ఏర్పాటు చేయడం

→ స్థానికంగా ఉన్న ఫిషరీస్ కార్యాలయం మరియు ప్రక్కనే ఉన్న మత్స్యకార గ్రామాలకు కృత్రిమ రీఫ్ సైట్యొక్క లోతుతో కూడిన వివరాలు ఇంకా GPS కో-ఆర్డినేట్లు అందించి ఒక సమాచార పత్రం విడుదల చెయ్యడం



**చిత్రం 16. ఎంపిక కోసం సరైన గ్రామాల జాబితా కోసం స్థానికులు మరియు అధికారులతో ప్రాథమిక విచారణలు**



**చిత్రం 17. ప్రాథమిక వాటాదారుల సమావేశం**

తీరప్రాంత జిల్లా మరియు మత్స్యకార గ్రామాలు మరియు ల్యాండింగ్ కేంద్రాల జాబితాను పరిగణనలోకి తీసుకుంటే, ఈక్రింది వివరాల కోసం ఒక ప్రశ్నావళిని ఉపయోగించి సేకరించిన సమాచారంతో సరైన గ్రామాల ఎంపిక జరుపవచ్చు–

**ఎ. కుగ్రామం/గ్రామంపేరు/పంచాయితీవివరాలు/FCS/సంఘం/అసోసియేషన్**

**బి. ముందస్తుస్క్రీనింగ్సమాచారం. ఇందులో-**

1. క్రియాశీలకంగా చురుకుగా ఉండే మత్స్యకారులు/సాంప్రదాయ మత్స్యకారులు మరియు హుక్ మరియు లైన్ ఆపరేటర్ల సంఖ్య;
2. ముఖ్యమైన ఫిషింగ్ గ్రౌండ్లు (చేపలు పట్టే ప్రదేశాలు), దిబ్బలు, కోఆర్డినేట్లు మరియు వనరులు;
3. ముఖ్యమైన ఫిషింగ్ గేర్లు మరియు పనిముట్లు;
4. సమీప మార్కెట్లు మరియు నగరాలకు సులువుగా వెళ్లే సౌకర్యం;
5. ప్రక్కనే ఉన్న సహజ రీఫ్ ప్రాంతాలు లేదా కృత్రిమ దిబ్బల ప్రదేశాలు/సైట్లు;
6. సాంప్రదాయ మరియు హుక్ మరియు లైన్ ఫిషింగులో చురుకుగా ఉన్న చుట్టుప్రక్కల గ్రామాలు;
7. దిగువన రాయితో లేదా సున్నపు రాయితో ఉండే నేలలు కలిగిన ప్రాంతాలు;
8. పరిశ్రమలు మరియు విస్రజన నాళాలు / జెట్టీలు / అవశేషాలు / రిగ్గులు / ప్లాట్ఫారమ్లకు సమీపంగా ఉండడం
9. ఉప్పు చెరువులు / చిత్తడి నేలలు / నదీ ముఖ ద్వారాలు / పరిశ్రమలో వాడిన నీటిని శుద్ధపరిచే ఈటీపీ విసర్జకాలు / లవణీయతను తగ్గించే డీసెలైనేషన్ ప్లాంట్ విడుదల మార్గాలు / థర్మల్ప్లాంట్ అవుట్లెట్ల నుండి ఎంత దూరంలో ఉన్నాయో లెక్కకట్టడం.
10. దీనికోసం ఎంపిక చేసి ప్రతిపాదించిన ప్రాంతం MPA / సీగ్రాస్బెడ్లు / సీవీడ్బెడ్లు / పగడపు దిబ్బల ప్రాంతాలు / అభయారణ్యం / నో-టేక్జోన్లు / నిషేధించబడిన జోన్లు మొదలైన వాటి పరిధిలోకి వస్తుందా?
11. సగటు అలల వ్యాప్తి / నీటితరంగపు వేగం / మరియు టర్బిడిటీ (నీటి చిక్కదనం) మరియు మృత్తికలను రవాణా చేసే అవకాశం ఉందా లేదా?
12. నౌకాశ్రయాలు / ఓడరేవులు లేదా నౌకలు, ఓడలు, టగ్లు మరియు రక్షణ నౌకల వ్యవస్థల యొక్క దళాధ్యక్షతలో / ముఖ్యమైన నావిగేషన్ మార్గంలాంటి పరిధులలోకి ఎంచుకున్న ఈప్రాంతం వస్తుందా ?
13. మత్స్యకారుల ఉద్దేశం, ఆసక్తి, ఏకాభిప్రాయం మరియు పరిసర ప్రాంతాలలో వారి మధ్య ఎటువంటి గొడవలు లేకుండా ఉన్నాయా ?

సరియైన గ్రామాలను జాబితా చేసిన తర్వాత ఆగ్రామాల యొక్క చేపలవేట పద్ధతులు, తీవ్రత, చేపలు పిల్లలని పెట్టె ప్రదేశాలను మరియు వనరుల ప్రత్యేకతలకు సంబంధించిన విషయాలను తెలుసుకునేందుకు అక్కడికి వెళ్లి ధృవీకరించాలి. ఇది ప్రాథమిక వాటాదారుల సమావేశం (PSM) ద్వారా జరుగుతుంది. ఎంపిక చేయబడిన గ్రామాలకి ఇది ఆమోద యోగ్యమైనదైతే, మత్స్యకారులు ప్రతిపాదన గురించి మరింత తెలుసుకోవాలని ఆసక్తి కలిగి ఉంటే, అన్ని ఇతర అంశాలు మరియు ప్రమాణాలు రీఫ్ ఇన్స్టాలేషన్ యొక్క కార్యాచరణతో పోలిఉంటే ముందస్తు నోటీసుతో అందరికీ సమాచారాన్ని అందించి రాష్ట్రమత్స్యశాఖ అధికారులు మరియు SHGలు, NGOలు మరియు సేవావిభాగాలు / సహకార సంస్థలు / సమాఖ్యలు / సొసైటీల ప్రతినిధులతో పాటు చురుకైన మత్స్యకారులు, నాయకులు మరియు యువత అందరూ కలిసి రెండవసారి సమావేశం అయ్యి నిశ్చయించుకోవాలి. ద్వితీయ వాటాదారుల సమావేశంలో (సెకండరీస్ టేక్ హోల్డర్స్ మీటింగ్, SSM) ఒక వివరణాత్మకమైన ప్రతిపాదనని శాస్త్రీయమైన వివరాలతో, దృశ్య శ్రవణ పద్ధతిలో వీడియోల ద్వారా, ప్రెజెంటేషన్లతో చర్చించబడుతుంది. పంచాయతీ మరియు నాయకుల ఆమోదంతో, ప్రేక్షకుల పూర్తి ఆమోదంతో నాయకులు (కనీసం ఐదుగురు, గరిష్టంగా పదిమంది సభ్యులు) సిఫార్సు చేసిన క్రియాశీలమైన మత్స్యకారులు మరియు యువతనుండి నామినేషన్లను ఆహ్వానించడం ద్వారా కృత్రిమ రీఫ్ సబ్ కమిటీ (ARSC) ఏర్పడుతుంది. వారి సంప్రదింపు వివరాలు మరియు ఆధార్కార్డుల జిరాక్స్ కాపీలు సేకరించబడతాయి. గ్రామపెద్దలు మరియు అమలు చేసే ఏజెన్సీ సభ్యుల మధ్య ఒక ఒప్పందం కుదుర్చు కోవడం జరుగుతుంది. ఇందులో ఈవివరాలను పంచుకుంటారు.

నాయకులు మరియు ARSC సభ్యులు సూచించినటువంటి తగాదాలు లేని /తాత్కాలిక ప్రదేశాలను (దిశలు మరియు భౌగోళిక స్థిరాంశాలు, లోతుతో సహా) గుర్తించబడతాయి. తరువాత భౌతికంగా ఆప్రదేశాన్ని పరీక్షించి ఎవరైతే ఆప్రదేశాలకి వెళతారో వారికి బోయల ద్వారా వెళ్లే సౌకర్యం కలిగిస్తారు.

తదుపరి కార్యాచరణలో ప్రాథమిక అంశమైన సామాజిక - ఆర్థిక మరియు బెంచ్ మార్క్ అంచనాల అధ్యయనాల నిర్వహణ ద్వారా జీవనోపాధి, వృత్తి, ఆదాయ స్థాయిలు మరియు మత్స్య వనరుల భాగస్వామ్యం, సామర్థ్యాలపై ఒక నివేదికను తయారుచేస్తారు. స్థానిక భాషలో సూచించిన విచారణ క్రమాన్ని, పాయింట్లను ఉపయోగించి నిర్ణీత సమయంలో వివరాలను సేకరించడం జరుగుతుంది. (అనుబంధం -1లో చుడండి)




చిత్రం 18 . రెండవదశ వాటాదారుల సమావేశం



చిత్రం 19 . ARSC సభ్యుల యొక్క వివరాలు పొందు పరచడం



చిత్రం 20. సామజిక - ఆర్థిక పరమైన వివరాలపై సర్వే



చిత్రం 21. ఎంవోయూ ఒప్పందం కుదుర్చుకోవడం మరియు అగ్రిమెంటు

**మత్స్యకారులతోచర్చించాల్సినఅంశాలు:**

1. వనరుల పరిమితులు మరియు వాస్తవికత
2. చేపల వేటలో తీవ్రత మరియు పెరిగిన వేట పనులు
3. క్షీణిస్తున్న జీవవైవిధ్యం, ఆర్థిక ఉత్పాదనలు, షేర్లు మరియు విస్తరణకు అవకాశం
4. తీరవనరులు చాలా తక్కువగా లభ్యం కావడం మరియు జీవనోపాధి కూడా తగ్గడం
5. నీటి ఉష్ణోగ్రతలు మరియు ఇతర విషయాల జోక్యం పెంచడం
6. పెరుగుతున్న జీవన వ్యయం మరియు ప్రాథమిక అవసరాలు ఏమి
7. ఎంపికలు: స్థిరమైన ఫిషింగ్ పద్ధతుల ద్వారా ఆర్థిక రాబడిని మెరుగుపరచడం ద్వారా తీరప్రాంత సమాజాల స్థితిస్థాపకతను (sustainability) మెరుగుపరచడం.
8. చేపల ఆవాసాలు మరియు వనరుల గుణకారాన్ని పునరుద్ధరించడం
9. చేపలవైవిధ్యం / బయోమాస్ మరియు స్థానిక ఉత్పత్తిని పునరుద్ధరించడం

10. కృత్రిమ దిబ్బల పరిచయం మరియు నిర్వహణ ద్వారా జీవజాతుల యొక్క పునరుద్ధరణ, సంరక్షణ మరియు సంతానోత్పత్తి పెంచే దిశగా వ్యవహరించడం మరియు గుమిగూడే జీవజాతుల యొక్క తగినంత జీవనిలువలను కూడా పునరుద్ధరించడానికి ఒక సాధనంగా మార్చడం

11. అకశేరుకాలు (పర్యావరణ వ్యవస్థ ఇంజనీర్లు) చక్కగా నివసిస్తూ మరింత ఉత్పాదక ఆవాసాలను నిర్మించేందుకు ఆశ్రయాలను మరియు ఉపరితలాలను పెంచడం.

12. హుక్ మరియు లైన్ ఫిషింగ్ యొక్క పునఃప్రారంభం మరియు ఖర్చులను తగ్గించడం / శిలాజల ఇంధనాలపై ఆధారపడటం / మరియు మానవశక్తి ద్వారా చేసే పనులు తగ్గించి సమయం మరియు శక్తిని ఆదా చేయడం


13. అవసరమైన జాతులు మరియు తగిన పరిమాణాలను (సైజు) మాత్రమే పట్టుకోవడంలో హరిత సాంకేతికతలు మరియు స్థిరమైన ఫిషింగ్ పద్ధతుల వైపువెళ్లడం.

14. విత్తనం మరియు వ్యవసాయంపట్ల యాజమాన్య వైఖరిని సృష్టించడం, తద్వారా సముద్రపు గడ్డిబీడు మరియు పునరుద్ధరణ అవకాశాలను ఎక్కువ చెయ్యడం

15. చేపల జీవవైవిధ్యం మరియు మత్స్య సంపదను కాపాడి, పెంపొందించి స్థిరీకరించడం, స్థిరత్వంవైపు భాగస్వామిగా ఉండటం.

16. హాని కలిగించే / బెదిరింపు జాతుల పరిరక్షణలో భాగస్వామిగా ఉండటం.

17. నీటి అడుగుభాగాన్ని యాంత్రికంగా గీరుతూ, తవ్వుతూ పాడుచేసే పెద్దసైజు నౌకలను నిరాకరించడం ద్వారా చేపలవేట ఆసక్తికరంగా మరియు ఆర్థికంగా లాభదాయకంగా చేయడంలో భాగస్వాములు కావడం.




**చిత్రం 22. ఆర్టిఫిషియల్ రీఫ్సబ్ - కమిటీ (ARSC) స్థాపన మరియు నిర్వహణా లక్ష్యాలు**